## SBI Collect ఉపయోగించి CPRMS సభ్యత్వరుసుము చెల్లించడానికి మాజీ ఉద్యోగులకు సూచనలు

మాజీ ఉద్యోగులు చెల్లింపు చేసే ముందు వారి యొక్క గని లేదా విభాగాన్ని సందర్శించి మరియు SBI Collect ద్వారా చెల్లింపులకు సంబంధించి సూచించబడిన నియమ నిబంధనలన్నిటిని కూడా క్షుణ్ణంగా చదివిన తర్వాత మాత్రమే చెల్లింపు కోసం ఒక ఉపక్రమించవలసిందిగా గమనిక. ఒకవేళ నిబంధనలు చదవకుండా చెల్లింపు చేసినట్లయితే తత్ సంబంధిత పరిణామాలకు, పొరపాటున చేసిన చెల్లింపుల రిఫండ్ లేదా మరే ఇతర సమస్యలకు యాజమాన్యానికి ఎటువంటి బాధ్యత ఉండదు.

- CPRMS లో సభ్యత్వం పొందబోయేవారు, లేదా
- ఇప్పటికే సభ్యులయి ఉండి తమ ప్రస్తుత సభ్యత్వాన్ని మాడిఫైడ్ స్కీం లోకి ఉన్నతీకరించుకోదలచిన వారు, లేదా
- ఏదేని కారణం వల్ల సభ్యత్వం చెల్లింపులో జాప్యం/ పొరపాటు జరిగి తక్కువ పడిన మొత్తాన్ని ఇప్పుడు చెల్లించబోవు వారు వారి యొక్క గని/ విభాగాన్ని సందర్శించి వారు చెల్లించవలసిన సభ్యత్వరుసుము మొత్తాన్ని తెలుసుకొనిన తరువాత SBI Collect మాధ్యమంలో వారి వెబ్ బ్రౌజర్ లో ఈ క్రింది లింకును
- https://www.onlinesbi.sbi/sbicollect/icollecthome.htm?corpID=10533 క్లిక్ చేసి చెల్లింపు ప్రారంభించగలరు. ప్రత్యామ్నాయంగా ఈ పక్కనున్న QR కోడ్ ను స్కాన్ చేయగలరు.

పేమెంట్ వెబ్ పేజ్ లొ మాజీ ఉద్యోగులు అక్కడ కనిపించే అన్ని గడులు తప్పనిసరిగా నింపాలి, తప్పులు దొర్లడానికి అవకాశం లేకుండా ఉండేందుకు ప్రతి గడిలో నింపిన సమాచారాన్ని ఆయా గడి క్రిందనే మరలా నింపవలసి ఉంటుంది.

ఉద్యోగులు వారి వివరాలు నింపడం పూర్తయిన తర్వాత ఏరియా ను ఎంచుకోవాలి ఏరియాల వివరాలు మూడంకెల సంక్షిప్త పద్ధతిలో ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు శ్రీరాంపూర్ ను **SRP** గా చూపడం జరిగింది.

తదుపరి వారి యొక్క స్కీంని ఎంచుకోవడాల్సి ఉంటుంది, NCWA ఉద్యోగులు CPRMSNE అనే ఎంపికను, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు CPRMSE అనే ఎంపికను ఎంచుకోవాలి.

చెల్లింపులు చేసే వివరాలు ఎలా ఉన్నాయో ఈ క్రింది పట్టికలో వివరంగా తెలియజేయడం జరిగింది ఏ ఎంపికను ఎంచుకుంటే ఏ ఫలితం ఉంటుందో ఈ క్రింద పట్టికలో వివరించాము.

| Paying For: | Description |
|---|---|
| NEW CPRMSNE MEMBERSHIP – RS 60000 | మాజీ ఉద్యోగి తన అర్హతను అనుసరించి ఇప్పుడే CPRMSNE లో సభ్యత్వం పొందగోరినట్లయితే అతడు ఈ ఎంపికను ఎంచుకొని రూ. 60 వేలను చెల్లించాల్సి ఉంటుంది. |
| APPLYING DIVYANG MEDICAL CARD – RS 20000 | దివ్యాంగులైన పిల్లలను కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు వారికి దివ్యాంగ్ మెడికల్ కార్డు పొందడం కోసం ఈ ఎంపికను ఎంచుకొని రూ 20000 చెల్లించాల్సి ఉంటుంది |
| EXISTING CPRMS MEMBERSHIP UPGRADATION – 60K MINUS OLD CONTRIBUTION | ఇప్పటికే ప్రాథమిక CPRMSNE స్కీమ్ లో సభ్యత్వం పొందిన మాజీ ఉద్యోగులు వారి యొక్క సభ్యత్వాన్ని CPRMSNE మాడిఫైడ్ స్కీమ్ లోకి మెరుగుపరచుకోవడం కోసం వారు ఇంతకు మునుపు కట్టిన మొత్తాన్ని 60 వేల నుంచి తీసివేయగా వచ్చిన మిగతా సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. దీనికోసం కచ్చితంగా వారి వారి గని/ విభాగంలో సంప్రదించి చెల్లింపులు జరపవలసిందిగా గమనిక. |

| | |
|---|---|
| PAYING SHORTFALL AMOUNT | ఇంతకుమునుపే CPRMSNE సభ్యత్వం పొంది ఉండి వివిధ కారణాలవల్ల సభ్యత్వ రుసుము పూర్తిగా చెల్లించలేకపోయినటువంటి వారు ఆ షార్ట్ ఫాల్ (Short Fall) కాంట్రిబ్యూషన్ చెల్లించడం కోసం ఈ ఎంపికను ఎంచుకోవాలి దీనికోసం కూడా గని/ విభాగాన్ని సంప్రదించి వారు తెలియజేసిన మొత్తాన్ని మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. |
| LOST MEDICAL CARD – RS 300 | CPRMSNE సభ్యత్వం పొందిన మాజీ ఉద్యోగులు ఒకవేళ వారి యొక్క మెడికల్ కార్డును పోగొట్టుకున్నట్లయితే లేదా ఉపయోగించడానికి వీలు లేకుండా ఆ మెడికల్ కార్డు పాడైపోవడం లేదా విరిగిపోవడం జరిగినట్లయితే మరొక డూప్లికేట్ మెడికల్ కార్డు పొందడం కోసం ఈ ఎంపిక ఎంచుకొని 300 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. |

**NEW CPRMSNE MEMBERSHIP – RS 60000**

CPRMSNE (Modified) స్కీమ్ లో కొత్తగా సభ్యత్వం పొందగోరి, ఇప్పుడు కొత్తగా మెడికల్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారు PAYING FOR: డ్రాప్ డౌన్ మెనూలో మొదటి ఎంపికైనటువంటి **NEW CPRMSNE MEMBERSHIP – RS 60000** అనే ఎంపికను ఎంచుకొని రూ 60000 చెల్లించాలి.

ఒకవేళ మాజీ ఉద్యోగి తాను సర్వీస్ లో ఉన్న సమయంలో అతని జీతంలో నుంచి ఏదైనా మొత్తం రికవరీ చేయబడినట్లైతే ఆ మొత్తాన్ని 60,000 లోంచి తీసివేసి మిగతా మొత్తాన్ని మాత్రమే చెల్లించవలసి ఉంటుంది

ఉదాహరణకు ఒకవేళ 14 వేల రూపాయలు జీతం లోంచి మినహాయించబడినట్లైతే ఇప్పుడు అతను 46000 చెల్లించాలి అనగా 60000 - 14000 = 46000

**APPLYING DIVYANG MEDICAL CARD – RS 20000**

మాజీ ఉద్యోగి తన దివ్యాంగులైనటువంటి పిల్లలకు దివ్యాంగ మెడికల్ కార్డు పొందటం కోసం ఈ ఎంపికను ఎంచుకొని రూ 20,000 చెల్లించాలి, ఒక్కొక్క దివ్యాంగ సంతానానికి ఒక్కొక్కసారి 20000 విడివిడిగా చెల్లించాలి.

**EXISTING CPRMS MEMBERSHIP UPGRADATION – 60K MINUS OLD CONTRIBUTION**

ఈమధ్య పొడిగించబడినటువంటి అవకాశం యొక్క గడువు తేదీ 31.03.2025 లోపల ఒకవేళ ఇప్పటికే ప్రాథమిక CPRMSNE లో సభ్యత్వం పొందెబడిన మాజీ ఉద్యోగి తన యొక్క సభ్యత్వాన్ని CPRMSNE (Modified) లోకి మెరుగుపరచుకోదలిస్తే అతను ఈ ఎంపికను ఎంచుకొని, తాను ఇంతకు మునుపు చెల్లించిన మొత్తాన్ని 60 వేల లోంచి తీసివేసి, మిగతా మొత్తాన్ని ఇప్పుడు తన సభ్యత్వరుసుముగా చెల్లించాలి.

ఉదాహరణకు ఒకవేళ ప్రాథమికంగా 10,000 చెల్లించి స్కీములో సభ్యత్వం పొందినట్లయితే ఇప్పుడు అతను మిగతా 50,000 చెల్లించి తన యొక్క సభ్యత్వాన్ని CPRMSNE (Modified) కిందకి మెరుగుపరచుకోవచ్చు. (60,000 – 10,000 = 50,000)

ఈ ఎంపికను ఉపయోగించే ముందు గమనించాల్సిన విషయం ఏమిటంటే మాజీ ఉద్యోగి కచ్చితంగా అతను ఇంతకుముందు చెల్లించిన మొత్తాన్ని ధ్రువీకరించడానికి తన ఆఖరి పని చేసినటువంటి గని/ విభాగాధిపతిని సంప్రదించి పూర్వము చెల్లించిన సభ్యత్వరుసుము మొత్తాన్ని వారి ద్వారా తెలుసుకున్న తర్వాత మాత్రమే చెల్లింపులు జరపాలి. ఉద్యోగులు గని/ విభాగాలను సంప్రదించకుండా తమంతట తాము స్వతహాగా చెల్లించినట్లయితే దొర్లే పొరపాట్లకు యాజమాన్యం బాధ్యత వహించదు.

**PAYING SHORTFALL AMOUNT**

ఒకవేళ మాజీ ఉద్యోగి ఏదేని కారణం చేత మునుపు చెల్లించిన సభ్యత్వ రుసుము పూర్తిగా లేదు అని తెలియజేస్తూ గని/ విభాగం వారు ఏదైనా మాధ్యమం ద్వారా నోటీసు ఇచ్చి తెలియజేసినట్లయితే వారు ఆ యొక్క లోటును పూడ్చేందుకు వారు తక్కువగా చెల్లించినటువంటి ఆ సభ్యత్వ రుసుమును ఈ ఎంపికను ఎంచుకొని ఇప్పుడు చెల్లించవలసి ఉంటుంది. అయితే వారు ఇంతకు మునుపు చెల్లించినటువంటి సభ్యత్వ రుసుములో లోటు ఎంత ఉన్నది అనేది తమ తమ గని/ విభాగ అధిపతి గారు వారు ధ్రువీకరించిన తర్వాత మాత్రమే ఈ చెల్లింపు చేయాలి.

**LOST MEDICAL CARD – RS 300**

ఒకవేళ తమ CPRMS మెడికల్ కార్డు పోగొట్టుకున్నా లేదా ఉపయోగానికి వీలు లేనంతగా పాడైపోయినా, విరిగిపోయినా మరే ఇతర కారణాలవల్ల దానిపైన ఉన్న సమాచారం తుడిచిపెట్టుకుపోయినా కూడా మరొక డూప్లికేట్ మెడికల్ కార్డు పొందడం కోసం దరఖాస్తు సమర్పించడంలో భాగంగా 300 రూ. ఈ ఎంపికను ఎంచుకొని చెల్లించవలసి ఉంటుంది.

పైన తెలిపిన ఐదు ఎంపికలలో **EXISTING CPRMS MEMBERSHIP UPGRADATION – 60K MINUS OLD CONTRIBUTION, PAYING SHORTFALL AMOUNT** మరియు **LOST MEDICAL CARD – RS 300** అనే ఎంపికలను ఎంచుకొని చెల్లింపు చేయబోయే ముందు గని విభాగాలను సంప్రదించిన తర్వాత చెల్లింపు చేసే సమయంలో వారు ఖచ్చితంగా వారి యొక్క మెడికల్ కార్డు నెంబర్ ను, MEDICAL CARD NO., IF ANY అనే ఫీల్డ్/ గడిలో నింపవలసి ఉంటుంది.

ఒకవేళ ఇది కాకుండా కేవలం కొత్తగా సభ్యత్వం పొందగోరువారు లేదా దివ్యాంగ్ మెడికల్ కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేయుచున్నవారు MEDICAL CARD NO., IF ANY అని ఉన్నచోట 0 (సున్నా) అని రాస్తే సరిపోతుంది, కానీ మిగతా సందర్భాలలో మాత్రం ఖచ్చితంగా వారి వారి యొక్క మెడికల్ కార్డు నెంబరును నింపవలసి ఉంటుంది.

ALREADY PAID AMOUNT * (ఆల్రెడీ పెయిడ్ అమౌంట్) అని ఉన్నచోట కచ్చితంగా మాజీ ఉద్యోగి తాను ఇంతకుముందు చెల్లించవలసినటువంటి మొత్తాన్ని రాయవలసి ఉంటుంది, దీనిని తమ తమ గని/ విభాగ కార్యాలయంలో తెలియజేస్తారు. ఒకవేళ కొత్తగా సభ్యత్వం పొందబోతున్నటువంటి వారు మాత్రం ఇక్కడ 0 (సున్నా) అని రాస్తే సరిపోతుంది.

AMOUNT PAYABLE మరియు CONTRIBUTION అని ఉన్నచోట ఇప్పుడు చెల్లించబోతున్న మొత్తాన్ని వ్రాయవలసి ఉంటుంది. ఉదాహరణకు మాజీ ఉద్యోగి ఇక్కడ 60 వేలు అని రాస్తే 60000 అతను చెల్లించబోతున్నాడు అని అర్థం, కాబట్టి జాగ్రత్తగా గమనించి గని/ విభాగంలోసంప్రదించిన తర్వాత మాత్రమే దీనిని నింపగలరు, ఇక్కడ దొర్లిన పొరపాట్లకు యాజమాన్యం బాధ్యత వహించదు.

తరువాత కింద Individual లేదా Organisation / Corporate అని ఉన్నచోట **Individual** అనే ఎంపికను ఎంచుకొని తర్వాత మాజీ ఉద్యోగి యొక్క పేరు, పుట్టిన తేదీ మరియు వారి మొబైల్ నెంబర్, ఇమెయిల్ ఐడి లను నింపాలి.

ఆ తరువాత ☐I have read and agreed to the Terms & Conditions అనే చెక్ బాక్స్ ను ✓ చెక్ చేసి తరువాత Next నెక్స్ట అనే బటన్ పైన క్లిక్ చేసి, తదుపరి స్క్రీన్ కి వెళ్ళవలసి ఉంటుంది. ఒకవేళ ఏవేని తప్పులు దొర్లినట్లయితే Reset రీసెట్ బటన్ ను క్లిక్ చేసి వివరాలన్నీ కూడా మళ్లీ సవ్యంగా నింపుకోవచ్చు.

తరువాత వచ్చే Verify Payment Details (వెరిఫై పేమెంట్ డీటెయిల్స్) పేజీలో ప్రధమంగా మనం మునుపటి పేజీలో నింపిన వివరాలన్నీ చూపబడతాయి, ఒకవేళ ఇందులో ఏమైనా తప్పులు గమనించినట్లయితే మళ్లీ **Home Page** లోకి వెళ్లి మొత్తం వివరాలన్ని చక్కగా నింపుకోవచ్చు. మరొక విషయం ఏమిటంటే పైన **Total Amount** అని ఉన్నచోట మనం చెల్లించబోతున్న మొత్తం చూపబడుతుంది, దానిని ఒక మారు సరిచూసుకొని మరల Next బటన్ పై క్లిక్ చేయవలసి ఉంటుంది.

తదుపరి **COMPLETE PAYMENT** (కంప్లీట్ పేమెంట్) అనే పేజీలో మనకు అందుబాటులో ఉన్నటువంటి రకరకాల చెల్లింపు మాధ్యమాలను వెబ్సైట్ చూపడం జరుగుతుంది, ప్రధానంగా NET BANKING/CARD PAYMENTS/OTHER PAYMENT MODES (నెట్ బ్యాంకింగ్/ కార్డు పేమెంట్స్/ ఇతర పేమెంట్ మాధ్యమములు) అని మూడు ఎంపికలలో మనకు అందుబాటులో ఉన్న దాన్ని ఎంచుకొని చెల్లింపు కోసం ఉపక్రమించాలి. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే కొన్ని కొన్ని మాధ్యమాలకు చెల్లింపు చార్జెస్/ పరిపాలనా చార్జెస్ ఉన్నవి కాబట్టి వాటిని చూసుకొని చెల్లింపు కోసం ముందుకు వెళ్లాలి.

తర్వాత మీరు ఎంచుకున్న ఎంపిక దృష్ట్యా ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారానో లేదా స్మార్ట్ కార్డుల ద్వారానో లేదా CHALLAN ప్రింట్ తీసుకొని బ్రాంచిని సందర్శించి చెల్లించడం ద్వారానో లేదా UPI మాధ్యమం ద్వారానో చెల్లింపును పూర్తి చేయచ్చు.

చెల్లింపు విజయవంతంగా పూర్తయిన తర్వాత "Your Transaction has been Successfully Completed" అనే సందేశం వెబ్సైట్ పేజీ పైన మనకు చూపబడుతుంది తరువాత ఆ యొక్క చెల్లింపు రసీదును డౌన్లోడ్ చేసుకోవడం లేదా ప్రింట్ తీసుకొని దానిని 24 గంటల తరువాత సంబంధిత గని/ విభాగాధిపతి వద్ద సమర్పించి దానిపైన సంతకము మరియు స్టాంపు చేయించి వారి CPRMS-NE దరఖాస్తుకు జత చేయవలసి ఉంటుంది.

ఇలా చెల్లింపు చేసిన వారు మరల డిడి తీయాల్సిన అవసరం లేదు వారి యొక్క చెల్లింపు రసీదుపై గని/ విభాగాధిపతి యొక్క సంతకము మరియు స్టాంపు వేసినటువంటి కాగితము వారి యొక్క చెల్లింపుకు రుజువుగా ఉపయోగపడుతుంది.

ఈ చెల్లింపు చేస్తున్న సమయంలో గమనించవలసిన మరొక విషయం ఏమిటంటే ఒకవేళ మాజీ ఉద్యోగి లేదా అతనికి సంబంధించిన వారెవరైనా కూడా చెల్లింపు చేసే సమయంలో ఏదైనా పొరపాట్లు చేయడమో లేదా నిర్దేశిత రుసుము కన్నా ఎక్కువ చెల్లించడమో జరిగినట్లయితే దానిని రీఫండ్ పొందగోరిన వారు 72 గంటల తర్వాత దొర్లిన తప్పును లిఖితపూర్వకంగా తమ గని/ విభాగాధిపతికి సమర్పించిన పిదప ఆ దరఖాస్తును సంబంధిత ఏరియా అకౌంట్ విభాగం వారు పరిశీలించి ఆ చెల్లించిన సొమ్ము కంపెనీ అకౌంటు లోకి జమ అయినది అని నిర్ధారించిన తరువాత మాత్రమే దానికి సంబంధించినటువంటి అన్ని నియమ నిబంధనలకు లోబడి ఆ యొక్క రిఫండ్ మాజీ ఉద్యోగికి చేయడం జరుగుతుంది. కాబట్టి చెల్లింపు జరిగే సమయంలో జాగ్రత్తగా అన్ని నిబంధనలను చదువుకొని ప్రతి ఫీల్డ్ లో సరైన సమాచారాన్ని నింపి సులభమైన ఈ ప్రక్రియను చక్కగా వాడుకోవలసినదిగా గమనిక.

**నోట్:** నిబంధనలు చదవకుండా, తమ గని/ విభాగం లో సంప్రదించకుండా చేసిన ఎటువంటి చెల్లింపులలోనైనా దొర్లిన పొరపాట్లకు కంపనీ ఎటువంటి బాధ్యత వహించదు కనుక జాగ్రత్తగా తెలుసుకొని, సంబంధిత గని/ విభాగం లో సంప్రదించి సమగ్ర అవగాహనతో చెల్లింపు చేయగలరు.

**Scan this QR Code for making payment online towards SCCL CPRMS-NE membership for:**

**1) New CPRMS-NE Medical Card Membership**

**2) Divyang Child membership**

**3) Up-gradation of Existing CPRMS-NE membership to CPRMS-NE (Modified) Scheme** (from 5 L to 8L)

**4) Making Short-fall contributions**

**5) Lost Medical Card amount**

Utilize this facility & Complete the payments at your convenience soon before the lapse of due date 31-03-2025



**Happy Payments**

**List of Gmail IDs created for official purposes by the respective Areas' AEPATB Cells**

Details of mobile Nos. added to WhatsApp group "CPRMS SCCL TEAM"

| SNo | Area | Gmail ID | ATB Officer No. added to Whatspp group CPRMS SCCL Team/ Other Info |
|---|---|---|---|
| 1. | Corporate (CPRMS Trust) | cprmsnesccl@gmail.com<br>cprmsnecorp@gmail.com | 8331043548 & 12 Other |
| 2. | Kothagudem | cprms.kgm@gmail.com | Murali SrPO 8332974180,<br>Mounika 9581959252 |
| 3. | Yellandu | cprmsneyld@gmail.com | Sai Swaroop SrPO 9640100266,<br>Laxminarayana 7013787615, |
| 4. | Manuguru | cprmsnemng@gmail.com | Srinivas SrPO 9618407725,<br>Jagadeesh 7075972531 |
| 5. | Bellampalii | bellampalliarea@gmail.com | Prashanth SrPO 9110755613, |
| 6. | Mandamarri | mandamarriareaatb@gmail.com | Asif DyPM 9502150215,<br>Maitreya 8897289150, 9000776264 |
| 7. | Srirampur | srpareacprms@gmail.com | Kantharao SrPO 9490739942, Swamy 9948854889 & 1 other |
| 8. | Ramagundam I | cprmsrg1area@gmail.com | Sravankumar SrPO 9441590055,<br>Arunkumar 9949127592 |
| 9. | Ramagundam II | atbrg2@gmail.com | Vamshidhar DyPM 9885796355,<br>Samatha 7815908749 |
| 10. | Ramagundam III | cprmsrg3@gmail.com | Srihari DyPM 9491144981,<br>Mamatha 9177928441 & 1 other |
| 11. | Bhupalpalli | cprmsatbbhp@gmail.com | Kranthi Kumar DyPM 8332974472,<br>Shiva 8008623673 |
| 12. | STPP | | |